విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

మను ధర్మ శాస్త్రం అమలుకు మోదీ కుట్ర

విశాలాంధ్ర-కుక్కునూరు: మనుధర్మ శాస్త్రం అమలుకు మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మేడేపల్లి రమణయ్య అన్నారు. శనివారం ఉదయం కుక్కునూరు మండలం సీతారామ నగరం గ్రామంలో భగత్ సింగ్ 93వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ప్రజాస్వామ్యం లౌకిక అనే పదాలను తొలగించి మనుధర్మశాస్త్రం అమలు కోసం మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రల పట్ల యువత అప్రమత్తంగా ఉండటంతో పాటు, విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం, మతసామరస్యాన్ని కాపాడుకుంటూ ఉద్యమించినప్పుడే అమరవీరులకు నిజమైన నివాళి అన్నారు. అనేక ఉద్యమాలను అణచివేయాలని, దేశంలో నూతన చట్టాల అమలు కోసం బ్రిటిష్ ప్రభుత్వం కుట్ర చేస్తున్న నేపథ్యంలో సర్దార్ భగత్ సింగ్ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర లక్ష్యం కావాలని పోరాడారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ శ్రీనివాస్, రాయి రమణయ్య, కనికంటి సీతారాములు, కే పున్నమ్మ, కే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-పెనుగొండ: చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు సిద్ధాంతం మత్స్యకార సంఘం నాయకులు, పెనుగొండ మండలం ఫిషర్ మేన్ సైకిల్ వర్తక సంఘం నాయకులు తెలిపారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలోసహకార సంఘం ప్రెసిడెంట్ కర్రీ కనకరాజు, ఉపాధ్యక్షులు కర్రీ పల్లపు రాజు, ప్రధాన కార్యదర్శి కొప్పాడి నాగమల్లేశ్వరరావు, మెంబర్లు కర్రీ ధనరాజు, కొప్పడి వీర వెంకట సత్యనారాయణ, కర్రీ రామదాసు మస్కపల్లి అన్నవరం ,పొన్నాల విజయ్, కర్రీ ఆంజనేయులు ,కర్రి రమేష్ ధనిశెట్టి రమేష్, పెనుగొండ మండలం ఫిషర్ మేన్ సైకిల్ వర్తక సంఘం ప్రెసిడెంట్ మోకా సూర్యచంద్ర, ఫిషర్ మేన్ సొసైటీ ప్రెసిడెంట్ పల్లప్రోలు సుబ్రమణ్యం ,సొసైటీ ప్రధాన కార్యదర్శి కర్రీ రామాంజనేయులు, ఉపాధ్యక్షులు లంకే నాగరాజు, జాయింట్ సెక్రెటరీ మల్లాడి శివప్రసాద్, మెంబర్లు వెంకట సత్యం, కొల్లాటి రాంబాబు, మేడా శ్రీను, సంధాడి రాజు, జోలేటి సంపతరావు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత పాటుపడాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: భగత్ సింగ్ ఆశయ సాధనకు నేటి యువత పాటుపడాలని పలువురు పేర్కొన్నారు. శనివారం స్థానిక కపర్ది భవన్లో భగత్ సింగ్ 93వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ఎం సీతారాం ప్రసాద్, పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు యాళ్లబండి రాజేంద్రప్రసాద్, కులం నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులుజ్ఞానరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ ఈ దేశం కోసం విప్లవాన్ని పోరాటంగా మార్చుకొని గొప్ప పోరాటయోధుడిగా నిల బడ్డారని కొనియాడారు. దేశంలో కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజల కోసం వారు చేసిన పోరాటం మరువలేని దన్నారు. తన పుట్టినరోజున భగత్ సింగ్ చిన్న తండ్రి జైలు నుంచి విడుదల కావటం ఆ కుటుంబం అంతా అదృష్టంగా భావించి ఆయనకు భగత్ సింగ్గాపేరు పెట్టారన్నారు. నేడు చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే చందంగా బిజెపి భగత్ సింగ్ మా వారసుడని చెప్పుకోవడం ఎంతో సిగ్గుచేటన్నారు. బొమ్మిడికృష్ణ, బాలు సిహెచ్. బాలు, తూము సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికి మరో అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర-ముదినేపల్లి : రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో నడిపించిన వైసీపీకి మరో అవకాశం కల్పించాలని దూలం స్వాతి పేర్కొన్నారు. మండలంలోని పెదగొన్నూరు గ్రామంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో డిఎన్ఆర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సంక్షేమాభివృద్ధితో చేసిన పనులు వివరిస్తూ మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ తాడంకి శిరీష, వైస్ ఎంపిపిలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, ఎంపీటీసీ ఏసుబాబు, నాయకులు మెట్రూ ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, రాచూరి కుమార్, పేర్ని పృథ్వి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-తణుకు: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఐజెయు, ఎపియుడబ్ల్యూజే నాయకులు జర్నలిస్టుల జాతీయ కోర్కెల దినం, భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మండల రెవిన్యూ అధికారి ఐ.భవాని, ఆపద్ధర్మ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావులకు వారి సమస్యలు తీర్చాలని కోరుతూ తణుకు జర్నలిస్టులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ బుచ్చిబాబు, కోడమంచిలి కృష్ణ,తుల బాస్కర్ ,ఏడుకొండలు,రాసాబత్తుల అణుకుమార్ ,సతీష్ ,విజ్ఞాన్ కుమార్ ,ఆనంద్ కుమార్ ,వెంకటేశ్వరరావు (బాబు),హరీష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కేంద్ర బలగాల కవాతు

విశాలాంధ్ర-పోడూరు: త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు,కేంద్ర పోలీసు బలగాలతో పోడూరు మండలంలోని జగన్నాథపురం, పండితవిల్లూరు, తూర్పుపాలెం గ్రామాలలో శనివారం కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్ పి డాక్టర్ అజిత ఆదేశాల మేరకు, నరసాపురం డి యస్ పి జి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో గ్రామాలలో కేంద్ర బలగాల కవాతు జరుగుతున్నదని పాలకొల్లు రూరల్ సీఐ కుడిపూడి సతీష్ తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు అధైర్య పడకుండా నిర్భయముగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటానికి పోలీస్ శాఖ సంసిద్ధంగా సన్నద్ధంగా ఉందని ఆయన అన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సత్య ప్రకాష్

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఐఏఎల్ రాష్ట్ర నాయకులు, ఇందుపల్లి సత్య ప్రకాష్ ఎన్నికయ్యారు. గత సంవత్సరం కూడా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా సత్యప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సంవత్సరం జరిగిన పోటీలో భారీ మెజారిటీతో సత్య ప్రకాష్ విజయం సాధించారు. కార్యదర్శిగా మదుపల్లి మధు ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా మల్లవల్లి రమేష్, సంయుక్త కార్యదర్శిగా అక్కినేని రమాకుమారి, కోశాధికారిగా బసవరాజు ఫణికుమార్, లైబ్రేరియన్ గా దుర్గారావు, మహిళా ప్రతినిధిగా పద్మాంజలి ఎన్నికైనారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సత్య ప్రకాష్ ను లాయర్లు, పట్టణ ప్రముఖులు పలువురు అభినందించారు. గతంలో సత్య ప్రకాష్ మూడుసార్లు మున్సిపల్ కౌన్సిలర్గా కూడా పనిచేశారు.

భగత్ సింగ్ ఆశయ సాధనకు పోరు సాగించాలి..

కోనాల భీమారావు

విశాలాంధ్ర-తణుకు: దేశ స్వాతంత్య పోరాటంలో అశువులు బాసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ఆశయ సాధనకు విద్యార్థులు, యువత పోరు సాగించాలని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కొనాల భీమారావు పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల 93 వ వర్ధంతిని పురస్కారించుకుని తణుకు పట్టణ%శీ%లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్ , సీపీఐ పార్టీల అధ్వర్యంలో స్థానిక వేంకటకృష్ణ దియేటర్ కూడలిలో వున్న భగత్ సింగ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కంబాన్ని ముద్దా డిన వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లని తెలిపారు. సైమన్ కమీషన్‌కి వ్యతిరేకంగా పోరాడిన లాలా లజిపతిరావుని తీవ్రంగా కొట్టి చంపిన బ్రిటిష్ పోలీస్ అధికారి సాండర్స్‌ను కాల్చి చంపారని, పారిశ్రామిక వివాదాల బిల్లు, ప్రజా భద్రత బిల్లు ద్వారా భారత ప్రజలని మరింత అణిచి వేసే ప్రయ త్నానికి నిరసనగా బ్రిటిష్ పార్లమెంట్ ముందు పొగ బాంబులు వేసి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ ప్రభుత్వంకు లొంగి పోయారని ఆ సంద ర్భంగా 1931 మర్చి 23 న బ్రిటిష్ వారు యువ కిషో రాలను ఉరి తీసారన్నారు. విప్లవ వీరుల త్యాగాలు ముఖ్యంగా విద్యార్థులు యువత మరిచిపోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి, నాయకులు పుట్టా అమ్మిరాజు, బొద్దాని మురళీకృష్ణ, బొబ్బిలి నాగబాబు, కోరాడ శివ, బొద్దాని కృష్ణ కిషోర్, బొద్దాని అప్పారావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు యు.మురళి తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలి...

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని నేటి యువత అలవరసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 93 వర్ధంతి కార్యక్రమం ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో జరిగింది. భగత్ సింగ్ చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరావు, ముఠా యూనియన్ ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసరావు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి బత్తుల వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లా డుతూ స్వాతంత్రం సాధించిన విజయాలను, రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న మతతత్వ పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించడమే విప్లవీరులు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్‌కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. భగత్ సింగ్ ఏ లక్ష్యం కోసం అయితే పోరాడారో ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదని ఆ స్వతంత్ర ఫలాలు పేద ప్రజలకు అందలేదని ఆయన విమర్శించారు. మరొకసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చివేస్తా రని విమర్శించారు. ఇప్పటికే భారతదేశ చరిత్రను మార్చి వేస్తున్నారని, భగత్ సింగ్ లాంటి స్వాతంత్ర పోరాటాల చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగించా రని, తిరిగి వెంటనే పాఠ్యాంశాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ ఆశయాలను అందరూ ముందుకు తీసుకువెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఠా యూనియన్ నాయకులు చంద్రారావు, కృష్ణ అప్పలనాయుడు, సత్తిబాబు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ఐజేయు పిలుపులో భాగంగా, ఏపీయూడబ్ల్యూజే అనుబంధంగా ఉన్న తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్త జర్నలిస్టుల హక్కుల దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు మాట్లా డుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు నిరంతరం పోరాడుతున్న పాత్రికేయుల భద్రత కోసం ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టు సమ స్యలు పరిష్కారానికి అంతా ఐక్యమత్యంతో పనిచేయా లని కోరారు. ఏళ్ల తరబడి పాత్రికేయ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారికి ఇంటి స్థలాలు, అర్హులైన వారికి అక్రిడేషన్లు, కరోనా బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, రైల్వే ప్రయాణంలో రాయితీని పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు ప్రమాద బీమా సౌకర్యం పునరుద్ధరించాలని, జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీయూడ బ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మీడి యాకు స్వేచ్ఛ ఉండాలన్నారు. మీడియాకు ప్రతిబంధ కాలు ఎదురైతే ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలుగుతుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యలను రాజకీయ పార్టీల నాయకులు తమ మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. సేవ్ జర్నలిజం సేవ్ డెమోక్రసీని కాపాడాలన్నారు. పాలడుగు సతీష్ మాట్లాడుతూ చిన్నతనంలోని స్వాతంత్ర ఉద్యమ పోరాట స్ఫూర్తిని కలిగిన వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. జర్నలిస్టుల సమస్యలను రాజకీయ నాయకులు తమ మేనిఫెస్టోలో పొందుపరచాలన్నారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం పర్యవేక్షకులు ఎల్ నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సిహెచ్ దొరబాబు, వెంకటరత్నం, భాను ప్రకాష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి రవికుమార్ రాజు, రామరాజు ఏపీయూడబ్ల్యూజే జిల్లా వైస్ ప్రెసి డెంట్ ఎస్ వి లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు కొల్లాటి మోషే, బాసం శెట్టి బాల బాలాజీ,గారపాటి ప్రసాద్, ప్రెస్ క్లబ్ సభ్యులు బూర్గుల శ్రీనివాస్, మహేష్, గోపీచంద్ , సూర్య ప్రకాష్ , ప్రసాద్, చిన్న, ఘంటా శ్రీనివాస్, ఘంటా, చిట్యాల రాంబాబు, రొక్కల నాగ బుజ్జి, పుండరీ కాంక్షుడు, రాజు శివ, సతీష్, , చిట్రో జు కృష్ణ, లక్ష్మణ్, రాంబాబు, జీఎం రాజు, దుర్గారావు, వర్ధన్, దేవ శివ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాల సాధనకు ఉద్యమించాలి

విశాలాంధ్ర-ఏలూరు: భగత్ సింగ్ ఆశయాల సాధనకు యువత ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా మాజీ కార్యదర్శి, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమం కురెళ్ళ వరప్రసాద్ అధ్యక్షతన ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నందు జరిగినది. ఆయన భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసు లోనే ప్రాణాలు అర్పించడం ద్వారా భారతదేశ స్వాతంత్ర పోరాటాన్ని ఉధృతం చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ షహీద్ భగత్ సింగ్ అని కొనియాడారు. నేడు దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, యువత వ్యతిరేక విధా నాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలను భగత్ సింగ్ చూపిన మార్గంలో కొనసాగించాలని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న మతతత్వ వాదులపై పోరాటాలను రూపొందిం చడమే మనమంతా భగత్ సింగ్ అర్పించే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొల్లూరి సుధారాణి, మావూరి విజయ, భజంత్రీ శ్రీను, బుగ్గల ప్రభాకర్, యోహాను, గొర్లి స్వాతి,ఉప్పులూరి లక్ష్మీ, భవాని, శుబ్బార్ ఖాన్,వరక శ్యామల,మన్నవ యామిని తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లలో చైతన్యం కోసమే స్వీప్: కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. శనివారం ఏలూరు కొత్త బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఓటర్లకు నమూనా ఈవిఎంలపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరు ఓటు హక్కు వినియోగించుకునే దిశగా జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన ఓటర్లందరూ తమ ఓటుహక్కు వినియోగించుకునేలా వివిధ రూపాల్లోఅవగాహన పరచడం జరుగుతుందన్నారు. వాట్సాప్ మెసేజ్, ఫొటోలు ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సాప్ నెంబరుకు కూడా పంపవచ్చన్నారు. ఈ సందర్భంగా ఓటర్లను చైతన్య పరిచేందుకు కళారూపం ప్రదర్శించిన కీర్తన కల్చరల్ సొసైటీ కథ దళం కళాకారులు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా పంచాయితీ అధికారి టి. శ్రీనివాస విశ్వనాథ్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజా వలి,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. ముక్కంటి, జిల్లా ప్రజా రవాణా అధికారి వరప్రసాద్, ఏలూరు తహశీల్దారు ముఖర్జీ, మున్సిపల్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఆర్టీసి పిఆర్ఓ నరశింహరావు తదితరులు పాల్గొన్నారు.

నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, జిల్లాలో ఎంసిసి ఉల్లంఘనపై గట్టిగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాలులో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన చర్యలపై కలెక్టర్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సంయుక్తంగా పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు జరుగుతుందన్నారు. ఎంసీసీ ఉల్లంఘనపై నమోదైన కేసుల వివరాలను ప్రతిరోజు ఈసిఐ కి నివేదికను పంపిస్తారన్నారు. ఇప్పటివరకు 41 ఫిర్యాదులు అందాయని, వాటిలో 29 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది అన్నారు. 19 ఫిర్యాదులను 100 నిమిషాల లోపుగానే పూర్తి చేయడం జరిగింది అన్నారు. జిల్లాలో ఐదు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, పౌరులకు సంబంధించిన ప్రతి వాహనాన్ని, ద్విచక్ర వాహనాలను తప్పక తనిఖీ చేయడం జరుగుతుందని, దీనిలో ఏ ఒక్కరికి మినహాయింపు లేదని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను ఒక చిన్నపాటి సంఘటన కూడా జరగకుండా సాధా రణ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా ఎస్ పి అజిత వేజెండ్ల తెలిపారు. ఎలక్షన్ సూపరింటెండెంటు సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు పాల్గొన్నారు.

కోట్లు వెచ్చించి పట్టణాన్ని అభివృద్ధి చేశాం: గ్రంధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పట్టణ అభివృద్ధికి గత ఐదేళ్లుగా రూ.100 కోట్లకు పైబడి నిధులను వెచ్చించామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం 20వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలను నేరుగా కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణానికి సంబంధించి గత పాలకుల హయంలో జరిగిన అభివృద్ధిని, ఈ 58 నెలల కాలంలో తన హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించార న్నారు. పట్టణంలో 39 వార్డులలో అవసరమైనచోట, శివారు ప్రాంతాలలో ప్రజల సూచనల మేరకు సీసీ రోడ్లు, డ్రైన్ లను నిర్మించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పట్టణంలో పెరిగే ప్రజలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి వ్యవస్థను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అమృత పథకంలో నిర్మించిన భారీ మంచినీటి రిజర్వాయర్లను రెండింటిని ఇప్పటికే ప్రారంభించుకోవడం జరిగిందని, ప్రతిరోజు పట్టణ ప్రజలకు విడుదల చేసే కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని సుమారుగా మూడు కోట్ల లీటర్ల వరకు పెంచడం జరిగిందన్నారు. చంద్రబాబు పాత రోజులను ప్రజలు మరిచిపోయారని భావించి మరోసారి ప్రజలను మోసం చేయడానికి బయల దేరారని విమర్శించారు. ప్రజలు అభివృద్ధికి సంక్షేమానికి పట్టం కట్టాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలని ఆయన కోరారు. ప్రజలంతా మే నెలలో జరగబోయే ఎన్నికలలో భీమవరం వైసీపీ అభ్యర్థిగా తనను , ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించి తద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వీఎన్ ఆదిత్య

దర్శకుడితో విశాలాంధ్ర ముచ్చట్లు....

విశాలాంధ్ర-లింగపాలెం : కుటుంబ, ప్రేమ కథ చిత్రాలలో దర్శకునిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న వి.ఎన్.ఆదిత్య 9, 10 తరగతులను లింగపాలెం మండలం సింగగుడెంలో చదివారని తెలియటంతో ఈ ప్రాంత ప్రజలలో మన వాడేననే భావన నెలకొంది. 1986-87లో ఈ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వపు విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ బ్యాచ్‌లో ప్రముఖ దర్శకునిగా గుర్తింపు పొందిన ఆదిత్య ఇక్కడ చదివారని తెలియటంతో ఈ ప్రాంత ప్రజలలో ఆసక్తి కలిగింది. ఈయన రాక కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న విశాలాంధ్ర ఈయనతో ముచ్చటించగా పలు విషయాలు పంచుకున్నారు. తన స్వగ్రామం ఏలూరు అని, తన తండ్రి సత్యప్రసాద్ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ గా లింగపాలెం బ్రాంచ్‌కి బదిలీపై వచ్చారని అన్నారు. రెండేళ్లపాటు సింగగుడెం ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులు చదివానని తెలిపారు. ఇంటర్, డిగ్రీ విజయవాడ సిద్ధార్థ కాలేజీలో చదివారని అన్నారు. డైరెక్టర్ కావాలని ఆశ ఉండడంతో 1992లో పినాకిని రైలెక్కి మద్రాసు వెళ్లానని, పినాకిని రైలు ఆరోజే ప్రారంభించారని వివరించారు. సంగీత శ్రీనివాస రావు దగ్గర అసిస్టెంట్‌గా పని చేశానన్నారు. 2001లో మనసంతా నువ్వే సినిమాకి దర్శకత్వం వహించటం, తొలి చిత్రం పెద్ద హిట్ అవ్వడంతో తన ఆశయం నెరవేరిందని, సంతృప్తి చెందానని పేర్కొన్నారు. నాగార్జునతో నేనున్నాను, ఉదయ్ కిరణ్‌తో మరో సినిమా శ్రీరామ్ చిత్రంతోపాటు 15 సినిమాలకు దర్శకత్వం వహించానని అన్నారు. రాజేంద్రప్రసాద్, జయసుధ కాంబినేషన్‌లో లవ్ ఎట్ 65 చిత్రం ఈ నెలలో విడుదలవుతుందని, ఈ చిత్రం ట్రైలర్ విడుదలయ్యి మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. త్వరలో అమెరికాలో హాలీవుడ్ చిత్రం తీయబోతున్నట్లు వివరించారు. ప్రస్తుత పరిస్థితులు గత పరిస్థితులకు సంబంధం లేదని, తొందరగా రిజల్ట్ కోసం చూస్తున్నారని, దీనివల్ల తాత్కాలిక ఆనందం ఉంటుందని, యువత ఓపికగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. బాల్య దశలో ఎన్నో అనుభవాలను గుర్తు చేసుకోవడానికి ఆత్మీయ కలయిక తీపి గుర్తు అని దీనిలో పాల్గొనటానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు.

డీఎన్ఆర్‌ను గెలిపించండి: వీర కుమారి

విశాలాంధ్ర - కైకలూరు : రానున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారానికి కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు సతీమణి దూలం వీరకుమారి కైకలూరు మండలం రాచపట్నం పంచాయతీ లోని వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారానికి 12వ రోజుగా పర్యటిస్తూ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని జనాశీస్సులు కూడా వారిరువురికి అందించి రానున్న ఎన్నికల్లో గెలిపించి విజయం చేకూర్చాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

యువతకు ఆదర్శప్రాయుడు భగత్ సింగ్: దేగా

విశాలాంధ్ర-ఏలూరు: దేశ యువతకు నిరం తర ఆదర్శప్రాయుడు భగత్ సింగ్ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభా కర్ అన్నారు.అఖిల భారత యువజన సమాఖ్య ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆర్.ఆర్.పేట, స్ఫూర్తి భవన్ నుండి రాయల్ టీ సెంటరు, సుబ్బమ్మ దేవి స్కూల్, మీదుగా చేపల తూము సెంటర్ భగత్ సింగ్ విగ్రహం వరకు సోషలిజం వర్ధిల్లాలని భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ఆశయాలను సాధించాలని నినాదాలు చేస్తూ కాగడాల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేగా ప్రభాకర్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులోనే ప్రాణాలు అర్పించడం ద్వారా భారతదేశ స్వాతంత్ర పోరాటాన్ని ఉధృతం చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ షహీద్ భగత్ సింగ్ అని కొనియాడారు.

మనదేశ దాస్య శృంఖలాలు తెంచడానికి భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ అప్పటి బ్రిటీష్ పార్లమెంట్ పై బాంబు వేసి దేశ స్వాతంత్ర కాంక్ష ప్రజలలో ఎంతగా ఉందో బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేశారు. ఆనాడు వారు ఏ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారో నేడు ఆ సామ్రాజ్యవాద దేశాలకు తాకట్టు పెట్టేలా బిజెపి పరిపాలన సాగుతుందని విమర్శించారు. నేడు దేశంలో యువతను నిర్వీర్యం చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని యువతను మత్తులో ఉంచేందుకు ప్రభుత్వాలు నిస్సిగ్గుగా ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు.విశాఖపట్నం ప్రాంతంలో 25 వేల కిలోల మత్తు పదార్థాలు దొరకడం ఇందుకు నిదర్శనమని అన్నారు. దేశ యువత పాలకులు వ్యవహరిస్తున్న యువత వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ పెరిగిపోతున్న నిరుద్యోగం, యువత వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలను భగత్ సింగ్ చూపిన మార్గంలో కొనసాగించాలని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న మతతత్వ వాదులపై పోరాటాలను రూపొందించడమే మనమంతా భగత్ సింగ్ అర్పించే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనింగ్ కమిటి సభ్యులు కురెళ్ళ వర ప్రసాద్ మాట్లాడుతూ యువత సంక్షేమానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, యువత చదివిన తగ్గా ఉద్యోగం కల్పించేలా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి సుధారాణి, మావూరి విజయ, నాగం అచ్యుత్,అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, భజంత్రీ శ్రీను,వరకా శ్యామల,ఉప్పులూరి లక్ష్మీ, భవాని,బి.కే ప్రసాద్, ఉప్పులూరి రవి, శాయనబాలు, కొండేటి రాంబాబు, కొండేటి మేరీ, బి దుర్గాప్రసాద్ , కె వెంకన్న, బి గణేష్, బి వంశీ, వై శివకుమార్, ఎం జగదీష్, బి నాగబాబు, వై శివ, కే సుబ్బారావు, భాస్కర్, పాస్టర్, బి మధు, ఎల్ భవాని, నాగేంద్ర, దాసు బి గుణశేఖర్, బి గౌతమ్, జే సురేంద్ర, ఏ మహేష్, జి మల్లేశ్వరరావు, ఎస్ నాగలక్ష్మి,టీ జానకి, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలు అనుసరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: బ్రిటిష్ సామ్రాజ్య వాదుల నుండి భారతదేశ విముక్తి కోసం సాగిన స్వతంత్ర సంగ్రామంలో తమదైన శైలిలో విప్లవ పోరాటం చేసిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ అతి చిన్న వయసులోనే ఉరి కొయ్య ముద్దాడిన విప్లవ వీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని యువతకు సీపీఐ కార్యకర్తలకు సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. వారి 93 వర్ధంతి సందర్భంగా స్థానిక ఏలూరు కొత్తపేటలో బొమ్మి రంగారావు స్వారక గ్రంథాలయం వద్ద భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని జరిపారు. భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐవైఎఫ్ నాయకులు భజంత్రీ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ దేశ లౌకిక వ్యవస్థను మతసామరస్యాన్ని కాపాడే పార్టీలను రానున్న ఎన్నికలలో గెలిపించుటకు యువకులు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భజంత్రీ శ్రీనివాస్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు ఎస్ సంజీవరావు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయ నిర్వాహకులు చింతల సూర్యనారాయణ, రెడ్డి నాగేశ్వరరావు, కొత్తల రాము, సిపిఐ నాయకులు గేదెల నాగేశ్వరరావు, కనకం జగన్, ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-కుక్కునూరు: బ్రిటిష్ సామ్రాజ్య వాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధనకు కమ్యూ నిస్టు కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైస్సాక్షి వెంకటాచారి పిలుపునిచ్చారు. శనివారం మండలం సీపీఐ కార్యాలయంలో విప్లవ వీరులు సర్దార్ భగత్ సింగ్ 93వ వర్ధంతిని జరిపారు. 1908లో జన్మించిన భగత్ సింగ్ భారత స్వాతంత్ర సంగ్రామంలో విప్లవ మార్గంలో పోరాడి 1931 మార్చి 23వ తేదీన బ్రిటిష్ ముష్కరులు ఉరివేశారని వెంకటాచారి పేర్కొన్నారు. ఆయన అనుచరులు రాజ్ గురు సుఖదేవులను కూడా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఉరి తీశారని తెలిపారు. భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా భారతదేశ లౌకిక వ్యవస్థను ప్రజాస్వా మ్యాన్ని మత సామరస్యాన్ని కాపాడే పార్టీలకు రానున్న ఎన్నికలలో ప్రజలు ఓట్లేసి గెలిపించాలని వెంకటాచారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కుక్కునూరు మండల సహాయ కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కూరాకుల బాబురావు, మడివి జోగేష్, ఆర్ బీమా కలుము, మడకం మంగ, ఆర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-తణుకు: భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుఖ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా శనివారం ఏఐఎస్ఎఫ్ అధ్వ ర్యంలో నాయకులు తణుకు పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ ధనాల అప్పారావు మాట్లాడుతూ కేవలం 23 సంవత్సరాల చిరు ప్రాయంలోనే ఉరి కంబాన్ని ముద్దాడిన యువకిషోరాలు వీరని అన్నారు. వీరి జీవితం యువతకి ఆదర్శం కావాలన్నారు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలపై వుందని దాని కోసం యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పోరు సాగించాలని వారు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు యు.మురళి, కే .యస్వంత్, టి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పిప్పరలో ముగ్గురు దేవతల జాతర

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం పిప్పర గ్రామంలో ఉన్న గ్రామ దేవతలు మహాలక్ష్మమ్మ, మహం కాళి అమ్మ, బంగారుపాపమ్మ, అమ్మవార్ల తీర్థం జరుగు తున్నట్లు అందరివాడు పిప్పర గ్రామానికి చెందిన కొలనువాడ సుబ్బరాజు శనివారం తెలిపారు. ఈనెల 24 తేదీ నుండి 26 వ తేదీ వరకు ఈ జాతర జరుగుతుందని భక్తులు జాతరలో భారీగా సంఖ్యలో పాల్గొంటారని ఆయన అన్నారు. 24 తేదీ రాత్రి సేవా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. గ్రామ పెద్దలు సహకారంతో ఈ తీర్థ మహోత్సవాలు ఘనంగా జరుగుతాయని అన్నారు.

కూటమి అభ్యర్థి బడేటి చంటిని గెలిపించండి

విశాలాంధ్ర-ఏలూరు: టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిడిపి ఎస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ విజ్ఞప్తి చేశారు.శనివారం స్థానిక 3వ డివిజన్ లో బడేటి చంటిని గెలిపించాలని,బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యో గాలు తీసుకువస్తామన్నారు. అవన్నీ రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యం అన్నారు. ఆయనపై నమ్మకంతో పరిశ్రమలు మన రాష్ట్రానికి వస్తాయని, బిడ్డల భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసిపి ప్రభుత్వంలో మాదకద్రవ్యాల రవాణాకు రెక్కలొచ్చాయని ధ్వజమెత్తారు. యువత భవిత, ప్రజల రక్షణను ప్రశ్నార్థకం చేసేలా రాష్ట్రంలో డ్రగ్స్ కలకలం రేపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అవినీతి, లంచగొండితనం, అధికారులపై రాజకీయనేతల ఒత్తిడి వంటివి నానాటికి పెరిగిపోతున్నాయని, వీటిని కట్టడి చేయడంలో ముఖ్యమంత్రి జగన్ ఘోరంగా విఫలం చెందారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టా లెక్కించాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు.రాబోయే ఎన్నికలలో ఒకటికి పదిసార్లు ఆలోచించి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా బడేటి చంటిని గెలిపించి నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యు. రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు మేనిఫెస్టోలో పెట్టాలి

విశాలాంధ్ర-నరసాపురం: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ఉంచాలని, అధికారం వచ్చిన అనంతరం వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇజ్రాయెల్, మారుతీ రావు లు అన్నారు. శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే పిలుపుమేరకు స్థానిక ఆర్డిఓ అచ్యుత అంబరీష్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సేవలందించి మరణించిన జర్నలిస్టులకు ఇప్పటివరకు పరిహారం ఇవ్వలేదని, అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ లు మంజూరు చేయటంతో పాటు అందరికీ ఇల్లు స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సేవ్ జర్నలిజం, సేవ్ డెమొక్రసీ అంటూ నినాదాలు చేసి, ప్ల కార్డులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలోసిహెచ్ వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, గంట ఆనందరాజు, పాండురంగారావు, అధికారి కొండబాబు,చెరుకూరి రాజేష్, రాంబాబు, సత్యనారాయణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మేరిమాత మహోత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నం నిర్మలగిరి మేరీ మాత మహోత్సవాలు రెండవ రోజు శనివారంనాడు భక్తులతో కిటకిటలాడింది ఉదయం ఫాదర్ ఫిలిప్పు దివ్య బలి పూజ నిర్వహించారు ఉదయం 9 గంటలకు ఫాదర్ కాటన్ బల్తాజర్ ఉదయం 10 గంటలకు ఫాదర్ కే జాన్ ఫాదర్ టీ జాన్ పవిత్ర ఆత్మ ప్రార్ధన వివరించారు మధ్యాహ్నం ఫాదర్ కే జాన్ దివ్య బల్లి పూజ నిర్వహించారు ఫాదర్ పి బాల జపమాల దివ్యబల్లి పూజలు నిర్వహించారు క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాను పీటర్ భక్తులకు దీవెనలు అందజేశారు తూర్పుగోదావరి పశ్చిమగోదావరి ఏలూరు జిల్లా కోనసీమ జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తుల హాజరై నిర్మలగిరి మేరీమాతను సందర్శించుకున్నారు కొందరు భక్తులు మృక్కులు చెల్లించుకుని తలనీలాలు సమర్పించారు ఉత్సవ కమిటీ భక్తుల సౌకర్యాలతో అన్ని ఏర్పాట్లు చేశారు అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశార నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఎస్ జాన్ పీటర్ భక్తులకు ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి ఆశీర్వది అందించారు

పోరాటాలకు యువత సిద్ధం కావాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : నిరుద్యోగ, ఇతర సమస్యలపై పోరాటాలకు యువత సిద్ధం కావాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎర్ర మధు, బంధం నాగేశ్వరరావు పేర్కొన్నారు. వేలేరుపాడు సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన కొరకు యువత నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న అసమానతలు, దోపిడి వ్యవస్థ అడ్డుకోవడంలో యువత ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లీ సాయిబాబు,మండల కార్యదర్శి బాడిశా రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్,జిల్లా కౌన్సిల్ పిట్టా వీరయ్య,విద్యార్థి,యువజన నాయకులు పిట్ట జయమ్మ,కరక మంగ, మడకం దుర్గారావు,బిమరాజు, లెనిన్,పాపారావు, తరుణ్,ముత్యలరావు, రాము, కారం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పోరాటాలు అజరామరం

విశాలాంధ్ర,జంగారెడ్డిగూడెం: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పోరాటాలు అజరామరం అని వక్తలు పేర్కొన్నారు.విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం స్థానిక ఏఐటీయుసి కార్యాలయం వద్ద సిపిఐ మండల కార్యదర్శి జేవీ రమణ రాజు అధ్యక్షతన శనివారం జరిగింది .ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐటీయుసి ఏలూరు జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు,సిపిఐ మండల కార్యదర్శి జె.వి.రమణరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదురించి అతి చిన్న వయస్సులోనే ఉరిశిక్షకు గురికాబడిన భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుఖ్ దేవ్ లను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.దేశ భవిష్యత్ కోసం ప్రాణాలను సైతం లెక్కచెయ్యని భగత్ సింగ్ లాంటి యువకులు భారతదేశానికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు ,జిల్లా ఉపాధ్యక్షుడు గొలిమే బాలయేసు ,ఏఐటీయూసీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర ఏలూరు: షణ పక్వాడా పక్షోత్సవాలలో ముగింపు రోజుల్లో భాగంగా స్థానిక పవర్ పేటలోని యూపీ స్కూల్ నందు ఏలూరు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏలూరు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కేపీఎల్ పద్మావతి, ఎంఈఓ రంగయ్య,యు పి హెచ్ సి తంగెళ్ళమూడి డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన పౌష్టికాహార ప్రాధాన్యత గురించి తల్లులకు వివరించారు.

జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ భీమవరం శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భగత్ సింగ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, నర్సాపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, జనసేన భీమవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసుల రాజులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు వాకల సత్యసాయిబాబా మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా విలేకరుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతున్నా పరిష్కారం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో ఏర్పడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా చొరవ తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చాలని ఆయన కోరారు. దీనిలో భాగంగా ఏపీయూడబ్ల్యూజే జాతీయకమిటీ పిలుపు మేరకు వివిధ పార్టీల అభ్యర్థులతో పాటు అధికారులకు వినతి పత్రాన్ని అందించామన్నారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు కె ఎస్ ఆర్ కె గోపాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు బి.నాగేశ్వర లింగమూర్తి, పట్టణ అధ్యక్షుడు కడలి వరప్రసాద్, పట్టణ కార్యదర్శి కమ్మిలి హనుమంతరావు, యూనియన్ సభ్యులు కె. రాజశేఖర్, కె.చినబాబు, కేశిరెడ్డి మాణిక్య తేజరావు, వెంకటేష్, శ్రీనివాసరాజు, అయ్యప్ప, బుర్రా అయ్యప్ప, పిఎస్వి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలపల్లిలో భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర, మొగల్తూరు: భగత్ సింగ్ వర్ధంతి అమర వీరుల దినోత్సవం సందర్భంగా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి స్థానిక శ్రీబండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శనివారం ఆరోగ్య వర్షిణీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తొలుతగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామ చరిత్రలో భగత్ సింగ్ ది ప్రతేక స్థానం అని, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అతి చిన్న వయస్సులోనే రాజీలేని పోరాటం నడిపిన చరిత్ర భగత్ సింగ్ ది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త నాగిడి రాంబాబు కే ఎస్ ఎన్ రాజు ఉంగరాల వెంకన్న ,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా: గుడాల గోపి

విశాలాంధ్ర-పోడూరు: పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి విజయం చేకూర్చాలని నియోజకవర్గ ప్రజలందరికీ తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి కోరారు. పోడూరు మండలం వద్దిపర్రు నుండి ఎన్నికల ప్రచారాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించి ఇంటింటి ప్రచారం జరిపారు. మీ మధ్యకు రావడం చాలా ఆనందంగా ఉందని గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలలో పాలకొల్లు నియోజకవర్గం లో వైసీపీ జెండా ఎగురవేసి జగనన్నకి బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు ఎంపీపీ సబ్బితి సుమంగళి ఏఎమ్ సీ వైస్ చైర్మన్ డీటీడీసీ బాబు మండల వైసీపీ కన్వీనర్ పితాని సత్యనారాయణ గ్రామ వైసీపీ అధ్యక్షులు వడ్లపాటి ఆనంద్ రాజు వడ్లపాటి సురేష్ మద్దా చంద్రకళ పెద్దపాటి పెద్దిరాజు బొద్దు బాబీ సొసైటీ చైర్మన్ కొప్రపాటి వీరస్వామి గెద్దాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ జీవితం ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: నేటి యువత భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర కార్యదర్శి బి ఎస్ సాగర్ అన్నారు. స్థానిక శ్రీ సాయి సూర్య హై స్కూల్ లో అరసం అధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాను. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ భగత్ సింగ్ కలలుగన్న భారతదేశంలో తిరోగమన శక్తులు రాజ్యమేలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భావప్రకటన స్వేచ్ఛను హరిస్తున్న నేటి మనువాద పాలకులకు వ్యతిరేకంగా దేశం మరో స్వాతంత్ర్య పోరాటం నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్యం అంటే కేవలం అధికార మార్పిడి మాత్రమే కాదని దోపిడీ లేని సమాజం ఏర్పరచడం నిజమైన స్వాతంత్ర్యం అన్నారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి పాండురంగారావు, ప్రముఖ కవి నిమ్మగడ్డ అశోక్ బాబు, నేత్ర వైద్యులు కె సురేంద్ర బాబు, విజన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం శ్రీనివాస్, శ్రీ సాయి సూర్య హైస్కూల్ కరస్పాండెంట్ కంచర్ల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కామవరపుకోట : స్వతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 91వ వర్ధంతి కామవరకోట సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి చింతలపూడి ఏఐ ఎస్ఎఫ్ మాజీ అధ్యక్షులు టీవీఎస్ రాజు ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టి నాగ బాలాజీ అధ్యక్షతన జరిగిన భగత్ గ్ వర్ధంతి సమావేశంలో టీవీఎస్ రాజు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తెచ్చిన మహనీయులని మనం కొనియాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు. జి సత్యనారాయణ. చలమల శ్రీనివాసరావు. బివి రాఘవులు. నల్ల మూతుల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-నరసాపురం: దంత క్షయం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నరసాపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పులపర్తి ప్రతాప్ అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీలో సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలబాలికలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యులు డా. పిఎస్ఎన్ మూర్తి బాలబాలికలకు దంత వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా పులపర్తి ప్రతాప్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఘంటా భాస్కరరావు ,మదర్ అండ్ చైల్డ్ కేర్ డీసీ ఝాన్సీ లక్ష్మి ఆర్థిక సహాయంతో టూత్ బ్రష్ లు,పేస్టులు ,చాక్లెట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పులపర్తి ప్రతాప్ హాస్టల్ కి ఎల్ఈడి ఛార్జింగ్ బల్బ్స్ అందచేశారు. లయన్స్ క్లబ్ సెక్రటరీ బాలకుమారి, పొన్నాడ సుబ్రమణ్యం, పద్మావతి, అల్లూరి బాబూరావు,నళిని, హాస్టల్ అధికారి వెంకట రమణ, వార్డెన్ కనకదుర్గ, వి.సురేష్ పాల్గొన్నారు.

భరత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పోరాటం చిరస్మరణీయం

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు సుఖ్ దేవ్, రాజ్ గురు, భగత్ సింగ్ ల ప్రాణత్యాగం చరిత్ర ఉన్నంతకాలం గుర్తుంటుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య అన్నారు. శనివారం కొమరం మల్లేశ్వరరావు అధ్యక్షతన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆ మహనీయుల 93వ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని విప్పలపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి స్వాతంత్రం కోసం నవ్వుతూ మృత్యువును ముద్దాడిన సుఖ్ దేవ్, రాజ్ గురు,భగత్ సింగ్ త్యాగాలను, వారి బలిదానాలను స్మరించుకుంటూ, వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలన్నారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కురసం సూర్యచంద్రరావు, ఉడత గంగాదేవి, తెల్లం వీరమ్మ, కొమరం గౌతమి, తాను వెంకాయమ్మ, కరటం వెంకటేశ్వర్లు, కారం వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కైకలూరు : పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడి వారికి సేవలు చెయ్యటమే నా ధ్యేయం అని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు పరిధిలోని 20వ వార్డ్ లలో 21వ రోజుగా జరిగిన గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమమునకు నాయకులతో కలసి పాల్గొని ప్రజలకు శుభోదయం పలుకుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రజాపాలన చేస్తున్న జగన్ నీ ఆశీర్వదించాలంటూ ప్రజలకు అభివాదం తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు ఎమ్మెల్యే డిఆన్ఆర్ కు స్వాగతం పలుకుతూ దుశ్శాలువాలు కప్పి వారి చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి గ్రామం సుస్థిర అభివృద్ధి చెందేలా అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించారని ఈ గుడ్ మార్నింగ్ కార్యక్రమంతో ప్రజల మధ్యకు వెళుతుంటే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఏ గడప గడపకు వెళ్లిన ప్రతి ఒక్కరు అన్ని విధాలా మాకు సంక్షేమం,అభివృద్ధి అందిస్తున్న జగన్ కే మా మద్దతని తెలుపుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,జిల్లా క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి పాట్రిక్ పాల్, శ్రీ కనక లింగేశ్వర దేవస్థాన చైర్మన్ బూరుబోయిన మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులపై కక్ష ఎందుకు భరత్ రామ్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : నగరంలోని వ్యాపారులపై ఎంపీ మార్గాని భరత్ రామ్ కక్ష కట్టారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్లో టీడీపీ ట్రేడర్స్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు మీడియా సమావేశంలో టీడీపీ నగర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, మాజీ కార్పొరేటర్ యిన్నమూరి రాంబాబు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ట్రేడర్స్ సెల్ ఆధ్వర్యంలో నగరంలో 22 రోజుల పాటు పర్యటించి వ్యాపారులను కలవడం జరిగిందన్నారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ తమపై కక్ష కట్టారని వ్యాపారులంతా ముక్తకంఠంతో అన్నారని తెలిపారు. వ్యాపారాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లోనే భరత్ రామ్ రోడ్లు తవ్వేసి నెలల తరబడి అలాగే ఉంచేయడం జరుగుతుందన్నారు. తన 25 పర్సెంట్ కమిషన్ కోసం భరత్ రామ్ ఏం చేయడానికైనా, ఎవరిని ఇబ్బంది పెట్టడానికైనా సిద్ధమేనని మండిపడ్డారు. దేవీ చౌక్ లో బ్యూటిఫికేషన్ కోసం రెండు నెలల పాటు రోడ్లు బ్లాక్ చేయడంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని గుర్తు చేశారు. సెంట్రల్ లైటింగ్ నిమిత్తం మెయిన్ రోడ్డులో కూడా అదే జరిగిందన్నారు. నగరంలో ఏమైనా అభి వృద్ధి పని మొదలు పెట్టె ముందు అందరినీ సంప్రదించాలన్నారు. నగరంలో ప్రధానంగా ఎంపీ భరత్ రామ్, వారి బంధువులు, వైకాపా నాయకుల ఆస్తులు ఉన్న ప్రాంతాల్లోనే అభివృద్ధి జరుగుతొందన్నారు. శివారు ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా ఉందన్నారు. భరత్ తన సినిమా మాదిరిగా వన్ టైం పొలిటీషియన్స్ మాత్రమేనని అన్నారు. ముందు పెద్దలకు గౌరవం ఇవ్వడం నేర్చుకోవాలని భరత్ కు సూచించారు. నగర ట్రేడర్స్ సెల్ అధ్యక్షులు నిమ్మలపూడి గోవింద్, ప్రధాన కార్యదర్శి మస్తాన్ చౌదరి, నాయకులు ముప్పన రుద్ర, మదినా సాహెబ్ పాల్గొన్నారు.

చంద్రబాబు ఆదేశాలు, సూచనలు పాటిస్తాం: బాలయోగి

విశాలాంధ్ర - అమలాపురం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రత్యేక ప్రణాళికతో సంసిద్ధం అవుతామని అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి తెలిపారు. దీనికి సంబంధించి పార్టీ తెలుగుదేశం అధినేత చంద్రబాబు చేసిన సూచనలు, ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని వెల్లడించారు. విజయవాడలో శనివారం జరిగిన పార్టీ ఎన్నికల శిక్షణ శిబిరానికి టీడీపీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు దాట్ల బుచ్చిబాబు(ముమ్మిడివరం), వేగుళ్ల జోగేశ్వరరావు(మండపేట), అయితాబత్తుల ఆనందరావు(అమలాపురం), బండారు సత్యానందరావు(కొత్తపేట)లతో కలిసి హరీష్ హాజరయ్యారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అమలాపురం ఎంపీతో పాటు పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అమలాపురం పార్లమెంటులో తిరిగి టీడీపీ జెండా ఎగుర వేస్తామని ప్రకటించారు. సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఇరువురు మధ్య ఆత్మీయత విరబూసింది. ఒకరిపై ఒకరు ఛలోక్తులు విసురుతూ నవ్వులు పూయించారు.

పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి భరత్‌కు లేదు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ కు లేదని జనసేన పార్టీ అధినేత అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ మండిపడ్డారు. శనివారం స్థానిక సాయికృష్ణ థియేటర్ వద్ద ఉన్న ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌కు డిపాజిట్లు రావంటూ భరత్ రామ్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా బదులిచ్చారు. 25% కమిషన్ కోసం ప్రజల సొమ్మును ఇష్టానుసారం ఖర్చు చేసి నీతి కబుర్లు చెప్పడం భరత్ కే చెల్లిందన్నారు. నిత్యం భరత్ పక్కనే ఉండే కాంట్రాక్టర్ మార్గాని సురేష్ కనుసన్నల్లోనే మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి అన్ని పనులు జరగడం వెనుక ఉన్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. రౌడీలకు, బ్లేడ్ బ్యాచిలకు పదవు లిచ్చి నెత్తిన పెట్టుకునే మార్గాని భరత్ వంటి వారికి ప్రజా ప్రతినిధులుగా పోటీ చేసే హక్కులేదన్నారు. కందుకూరి వీరేశలింగం పార్కులో వీరేశలింగం విగ్రహం పెట్టడానికి ముందుకు వచ్చిన స్థానికులను అడ్డుకునే ప్రయత్నం చేసి ఛీ కొట్టించు కున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు భరత్ ని నమ్మరని, భరత్ ఏమో వార్డు నాయకులను నమ్మరని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్న భరత్‌కు ఈ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకుండా ఓడించాలని జనసేన నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలకు అనుశ్రీ పిలుపునిచ్చారు.

శంగార వల్లభుడి ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - పెద్దాపురం : మండ లంలోని తొలి తిరుపతి స్వయంభూ శంగార వల్లభుడి ఆలయానికి శనివారం భక్తులు బారులు తీరారు. పాల్గుణ మాసం మొదటి శనివారం కావడంతో వేల సంఖ్యలో స్వామి వారి దర్శనానికి మరింత పోటెత్తారు. ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ఈఓ వడ్డి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా స్వామి వారికి రూ.03,52,957లు ఆదాయం సమకూరినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సుమారు పదిహేను వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా భక్తులకు ప్రసాద వితరణ అన్నదానం నిర్వహించినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచే బుచ్చిరాజు, ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, సిబ్బంది కృష్ణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ - గణపవరం: టీబీ నిర్మూలన పై అవగాహనా కార్యక్రమం ప్రపంచ టీబీ నిర్మూలన దినోత్సవం సందర్భంగా శనివారం, చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు కలిసి కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్ మెంట్ ఆఫ్ జువాలజీ,డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1,2 సమిష్టిగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ టిబి నిర్మూలన ఆవశ్యకతతో పాటు గణపవరం పీహెచ్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సిహెచ్ చైతన్య, కోఆర్డినేటర్ , డాక్టర్ జి వెంకటరావు, డాక్టర్ జి వి వెంకట రమణ , ఎం ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షేక్ పర్వీన్, పి. భాస్కర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి ,ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె విల్సన్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు టీబీ పట్ల అవగాహన కల్పించడంలో, నిర్మూలనకు దోహదపడటంలో యువకుల పాత్ర కీలకమన్నారు.

రెండో రోజు ప్రజా ఆశీర్వద యాత్ర

విశాలాంధ్ర - తాళ్ళపూడి : అవ్వా నీకు పెన్షన్ వస్తుందా, సంతోషంగా జీవిస్తున్నావా? తాతా నువ్వు పెన్షన్ అందుకుంటున్నవా? ఆరోగ్యం బాగుందా? అని అడుగుతూనే నా పేరు తలారి వెంకట్రావుని నన్ను ముఖ్యమంత్రి జగన్ పంపారు, జగనన్నకు రెండు ఓట్లేయలని చెబుతూ ఇంటింటి ప్రచారం జోరు గా సాగుతోంది. మండలం లోని మలకపల్లి గ్రామం లో చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర రెండవ రోజు కొనసాగింది. గ్రామానికి వచ్చిన తలారి వెంకట్రావును మండల సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షులు కుంటముక్కల కేశవ్ మండల వైకాపా అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర రావు, ఎంపీపీ పోసిరాజు, ఎస్సీ సెల్ నాయకులు సిర్రా గంగారావు స్థానిక వైకాపా నాయకులు గెద్దం సూర్యారావు, సూదిన సూరిబాబు, పూడి బుచ్చియ్య, గెద్దం చిన బాబు, కొడమంచిలి రామ కృష్ణ, నూతంగి పృద్వి, కొక్కిరిపాటి చిన్ని, నాగ వాసు గెద్దం వెంకట్రావు ఎక్స్ ఏ.ఎం.సి వల్లభసెట్టి శ్రీను, యాళ్ల బాబూరావు, గండి రాంబాబు, డాకే రాజు, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు మండిగ గిరి తదితరులు పాల్గొన్నార్ను

మహనీయుల స్ఫూర్తిగా ముందుకెళ్లాలి

విశాలాంధ్ర - కొత్తపేట : శెట్టిబలిజ జాతిపిత, బర్మా కేసరి అపర దానకర్ణుడు, విద్యావేత్త, కీర్తి శేషులు దొమ్మేటి వెంకట రెడ్డి 171వ జయంతి కొత్తపేటలో ఘనంగా నిర్వహించారు. మండల యువ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో కొత్తపేట మండల పరిసర ప్రాంతాల్లో విభిన్న ప్రతిభావంతులకు మరియు వృద్ధులకు బిర్యానీ ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ నేటి యువత మహనీయులైన మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, దొమ్మేటి వెంకట రెడ్డి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు సేవదృక్పథం కలిగి ఉండాలని కోరారు. యువ శెట్టి బలిజ సంఘం స్థాపించిన తరువాత అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ఈ సహాయ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్న శెట్టి బలిజ సోదరులకు అందరికీ దన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బొక్కా ప్రసాద్, శీలం కొండబాబు, ముషిని వెంకట రమణ, కముజు తాతాజీ, కడలి భీమా, దంగేటి సాయి, రాయుడు బాబీ, రాయుడు కార్తిక్, కముజు వర ప్రసాద్, కుడిపూడి గణపతి, దూనబోయిన హరినాథ్, చిట్టూరి రమణ, దొంగ సాయి, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో కానరాని అభివృద్ధి

విశాలాంధ్ర - సీతానగరం: శంకుస్థా పనలు చేస్తే అభివృద్ధి జరిగినట్లేనా అని జనసేన సీనియర్ నాయకుడు మద్దాల ఏసు పాదం అన్నారు. రఘుదేవపురం గ్రామంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మద్దాల ఏసు పాదం మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గ గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. సీతానగరం మండలంలో సి ఎచ్ సి, ఎత్తిపోతల పథకాలు శంకుస్థాపనలకే పరిమితం అయ్యాయి అని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా 24కిమి రోడ్డు పూర్తి చేయలేకపోయారు వీరు ఏమి అభివృద్ధి చేస్తారు అని ఎద్దేవా చేశారు. ఒక ఓటు వేస్తే ముగ్గురు పని చేస్తాము అని చెప్పి మూడు మండలాల్లో దొరికినకాడకి దోచుకున్నారు అని ఆరోపించారు. సంక్షేమ పథకాలు అందిస్తున్నాము అని చెప్పుతూ ప్రజలను పన్నుల పేరుతో నిలువుదోపిడీ చేశారు అని దుయ్యబట్టారు. టిడిపి, జనసేన, భాజపా ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణను గాజు గ్లాసు పై ఓటు వేసి గెలిపిస్తేనే రాజానగరం అభివృద్ధి సాధ్యం అని అన్నారు. మట్టా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి మార్పు అంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు అని జన సైనికులు సహనాని పరీక్షించవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తోట పవన్ కుమార్, వలవల నానాజీ, పోసిరత్న%శీ%, విజయ్ శంకర్, సత్యనారాయణ, రాయపాటి పార్వతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఆలమూరు : జీవితంపై విరక్తితో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్న ఘటన ఆలమూరు మండల పరిధిలోని జొన్నాడ నుండి పాండిచ్చేరి యానం వెళ్లే గోదావరినది చెంతన ఉన్న ఏటిగట్టు వద్ద చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీను నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం అనంతపురం జిల్లా మూదిదిబ్బ మండలం వేములవారిపల్లె గ్రామానికి చెందిన ఊదలపల్లి రమేష్ బాబు(45) అనే వ్యక్తి శనివారం ఆలమూరు గోదావరి ఏటిగొట్టు వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నా రన్నారు. ఇదిలా ఉండగా ఆలమూరులో గత 30 సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న మృతుడి సోదరుడు రామకృష్ణ వద్ద రమేష్ బాబు ఉంటూ అప్పుడప్పుడు డబ్బులు అడుగుతూ ఉండేవాడని అయితే, మృతుడికి తల్లిదండ్రులు లేకపోవడంతో చెడు వ్యసనాలకు లోనై వివాహం జరగకపోవడంతో అతడు జీవితంపై విరక్తిచెంది బతకడం ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విఆర్ఓ సహకారంతో మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దేశంకోసం ఉరికంభమెక్కిన మహనీయులు

విశాలాంధ్ర - కొయ్యల గూడెం : దేశం కోసం చిన్న వయసులోనే ఉరి కంభం ఎక్కిన మహనీ యులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో సీపీఐ కార్యాలయం వద్ద భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ భగత్ సింగ్ చేసిన త్యాగాలు నేటి యువత గుర్తు చేసుకోవాల్సిన విష యం ఎంతైనా ఉందని తెలిపారు. నేటి సమాజంలో జరుగుతున్న దోపి డీపై నిర్వహించే పోరాటాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అతి చిన్న వయసులో దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్స రాలకే ఉరితాడును ముద్దాడిన మహనీయులని, భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేటి యువత పోరాడాలని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, పట్టణ కార్యదర్శి ఎస్.కె బాజీ, ప్రత్తిపాటి గంగరాజు, పులపాకుల దుర్గారావు, ఖాసీం,తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను విధుల నుంచి తొలగింపు

విశాలాంధ్ర-ఏలూరు : కొయ్యలగూడెం మండలం పరింపూడిలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఇద్దరు మహిళా వాలంటీర్లను విధుల నుండి తొలగించినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - నిడమర్రు: రాబోయే సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా శనివారం నిడమర్రు పోలీసు సిబ్బంది ,ఎఫ్ ఎస్ టి టీంలతో నిడమర్రు వైయస్సార్ కాలనీ వద్ద వాహన తనిఖీలు చేయడం జరుగుతుందని నిడమర్రు ఎస్ ఐ ఆర్ శ్రీను తెలిపారు.

భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర -భీమవరం: బ్రిటీష్ వారి ధాస్యశృంఖలాల నుండి దేశాన్ని విడిపించడానికి తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన సర్దార్ భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న నల్ల దొరలపై పోరు సల్పాలని ఎఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతిని శనివారం సిపిఐ, ఎస్ఎఫ్, వైఎఫ్ అధ్వర్యంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు నిజమయిన దేశ భక్తులని నివాళులు అర్పించారు. వారి స్ఫూర్తితో విద్యార్థి, యువత వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలకులపై సమరశీల పోరాటాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వై.వి.ఆనంద్, పి.యాకోబు, కపురు శ్రీను, పాలా త్రిమూర్తులు, గూడూరి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.